ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.10.2025 సమయం : 1905 గంటలు

ముఖ్యాంశాలు

1. నౌకా పరమైన అనుసంధానంతో పాటుగా పర్యావరణ హితమైన నౌకా రవాణా , పారిశ్రామిక అనుకూల విధానాలు మొదలైన సేవలతో సముద్ర యానానికి మనదేశం ప్రధానమైన కేంద్రంగా మారనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు ఖరారు చేసే దిశగా మన దేశం చర్చలు కొనసాగిస్తుందని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది.

3. దేశవ్యాప్తంగా 76 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలు అభివృద్ధి పరిచే ప్రణాళికకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఆమోదం తెలిపారు.

4. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా భారత్ తో జరుగుతున్న రెండవ సెమీఫైనల్లో ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసి ఆలౌటైంది.

PM-Maritime Post

భారత్ నౌకా పరమైన అనుసంధానం తో పాటుగా పర్యావరణ హితమైన నౌకా రవాణా , పారిశ్రామిక అనుకూల విధానాలు మొదలైన సేవలతో సముద్ర యానానికి ప్రధానమైన కేంద్రంగా మారనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సముద్రయాన రంగంలో భారత్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని ప్రధానమంత్రి తమ ఆలోచనలను సామాజిక మాధ్యమ పోస్ట్ ద్వారా పంచుకున్నారు.

సముద్ర యాన రంగంలో పెట్టుబడులకు భారత్ అత్యంత ఆకర్షణీయమైన కేంద్రంగా ఉందని అన్నారు. అతి పొడవైన తీరప్రాంతాలు , ప్రపంచ స్థాయి రేవులు అందుబాటులో ఉన్నాయని ఈ అంశాలను సానుకూలంగా పరిగణించి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. భారతదేశంలో ఉన్న వ్యూహాత్మక ప్రాంతాలు , అత్యాధునిక రేవు మౌలిక సదుపాయాలు , నూతన ఆవిష్కరణల దిశలో నిబద్ధత వల్ల నౌకా నిర్మాణం , రేవు కార్యకలాపాలు , సముద్ర రవాణా తదితర రంగాల్లో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని నరేంద్ర మోడీ వివరించారు.

NSD

FM Bhutan visit

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల శాఖకు చెందిన ప్రతినిధివర్గం భూటాన్ లో నాలుగు రోజుల అధికార పర్యటనలో పాల్గొంటున్నది. భూటాన్ తో సుదీర్ఘకాలంగా ఉన్న పరస్పర గౌరవం , విశ్వాసం, ఈ ప్రాంతపు ప్రగతి గురించి ఈ

పర్యటనలో చర్చకు రానుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. 1765లో నెలకొన్న చారిత్రక సాంగ్చెన్ చోఖర్ మొనాస్టరీ సందర్శన తో నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని ప్రతినిధి వర్గం ఈరోజు తన పర్యటను ప్రారంభిస్తుంది. అక్కడ సుమారు 100 మంది బౌద్ధ బిక్షువులు బౌద్ధంపై పరిశోధనలు చేస్తున్నారు. ఆర్థిక మంత్రి భూటాన్ రాజు జిగ్మే కేసర్ నాంజిల్ వాంగ్చుక్, ప్రధానమంత్రి దాసో షేరింగ్ తోబ్గేగే తో  సమావేశమవుతారు.

NSD

MEA briefing :

అమెరికాతో వాణిజ్య ఒప్పందాలు ఖరారు చేసే దిశగా మన దేశం చర్చలు కొనసాగిస్తుందని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. కొత్త ఢిల్లీలో ఈ మధ్యాహ్నం విదేశీ వ్యవహార శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ విలేకరులతో మాట్లాడుతూ ఈ అంశంపై ఉభయ దేశాలు చర్చలు కొనసాగిస్తున్నాయని అన్నారు. రష్యా కంపెనీల నుంచి  చమురు కొనుగోలు చేసే విషయంలో అమెరికా విధించిన సుంకాల కు సంబంధించిన సమస్యలపై అధ్యయనం చేస్తున్నామని స్పష్టం చేశారు.

మనం సహజంగానే భౌగోళిక విపణిలో మారుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకుంటామని అన్నారు. 140 కోట్ల మంది ప్రజల ఇంధన భద్రతను తీర్చేందుకు ఎక్కడ ధరలు తక్కువగా ఉంటే అక్కడ కొనే విధంగా మన దేశం వ్యవహరిస్తుందని అధికార ప్రతినిధి తెలిపారు. పాకిస్తాన్ అఫ్గానిస్థాన్ అంశంపై అడిగిన ప్రశ్నకు రణధీర్ జైస్వాల్ సమాధానం ఇస్తూ పొరుగుదేశానికి ఆమోదయోగ్యం కాని

సరిహద్దు తీవ్రవాదం గురించి పాకిస్తాన్ పునరాలోచించాలని అన్నారు. అఫ్గానిస్థాన్ సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, స్వాతంత్ర్యం విషయంలో మద్దతు ఇవ్వడానికి మన దేశం కట్టుబడి ఉందని అన్నారు.

NSD

Jayashankar Cyprus FM meeting

సైప్రస్ దేశపు సార్వభౌమాధికారం సమైక్యత ప్రాదేశిక సమగ్రతకు భారత్ మద్దతు సుస్థిరంగా కొనసాగుతుందని విదేశాంగ మంత్రి డాక్టర్ జయశంకర్ ఈరోజు పునరుద్ఘాటించారు. ద్వి మండల, ద్వివర్గ సమాఖ్య కు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానాలను అనుసరించి రాజకీయ సమానత్వం కల్పించాలని ఆయన కోరారు. సరిహద్దు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో సైప్రస్ నిరంతరం అందిస్తున్న మద్దతును మన విదేశాంగ మంత్రి ప్రశంసించారు. పహల్గాం ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించడంతోపాటు మన దేశం సాగిస్తున్న ఉగ్రవాద వ్యతిరేక పోరాటానికి సైప్రస్ మద్దతు పలికిందని గుర్తు చేశారు.

బైట్

NSD

ASHWINI- PASSENGER HOLDING AREA

దేశవ్యాప్తంగా 76 రైల్వేస్టేషన్లలో ప్రయాణికుల సౌకర్యాలు అభివృద్ధి పరిచే ప్రణాళికకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ ఆమోదం తెలిపారు. కొత్త ఢిల్లీ రైల్వే స్టేషన్లలో చేపట్టిన పనులు విజయవంతం కావడంతో.. ఈ నిర్ణయం తీసుకున్నారు. స్థానిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని దేశవ్యాప్తంగా వినూతన పద్ధతిలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు రైల్వే శాఖ తెలిపింది. 2026 పండుగల సీజన్ కల్లా ఈ పనులు పూర్తి చేయాలని కేంద్రమంత్రి ఆదేశించారు. కొత్త ఢిల్లీ స్టేషన్లో దీపావళి, ఛట్ పండుగ నేపథ్యంలో భారీగా ప్రయాణికుల రద్దీని.. అంతకుముందే నాలుగు నెలల్లో కల్పించిన సౌకర్యాలు, సమస్య లేకుండా చేశాయని అన్నారు.

NSD

RAJNATH- MALAYSIA VISIT

రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మలేషియాలో రెండు రోజుల పర్యటనకు ఈరోజు కౌలాలంపూర్ చేరుకున్నారు. నవంబర్ 1 న జరిగే 12 వ ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశంలో పాల్గొంటారు. 15 సంవత్సరాల కాలంలో ఆసియాన్ రక్షణ మంత్రుల వేదిక సాధించిన విజయాలను గురించి రానున్న కాలంలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి రేపు సమావేశంలో ఆయన ప్రసంగిస్తారు. రెండు రోజుల పాటు జరిగే తమ పర్యటనలో రాజ్ నాథ్ సింగ్ ఆసియాన్ దేశాల రక్షణ మంత్రులతోను మలేషియా సీనియర్ నాయకులతోను సమావేశమవుతారు. ఆసియాన్, ప్లస్ దేశాల మధ్య రక్షణ సహకారాన్ని పెంపొందించే అంశంపై చర్చించేందుకు ఆ సదస్సు ఏటా జరుగుతుంది.

NSD

Bihar governor Patel address

సర్దార్ పటేల్ దేశాన్ని సమైక్యం చేయడంలో ముఖ్యపాత్ర నిర్వహించారని , సంస్థానాలను శాంతియుతంగా దేశంలో విలీనం చేసేందుకు అవిశ్రాంతంగా పాటుపడ్డారని బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ అన్నారు ఢిల్లీ శాసనసభలో సర్దార్ వల్లభాయ్ పటేల్ , ఆయన దేశ సమైక్యతకు అందించిన విశిష్ట సేవలపై ఏర్పాటైన సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు సర్దార్ పటేల్ దేశ వైవిధ్యాన్ని గౌరవిస్తూనే ప్రజల మధ్య భావ సమైక్యత కోసం పాటుపడ్డారని , దేశ ప్రజల్లో జాతీయ అస్తిత్వ భావనను గాఢంగా పాదుకొల్పారని కూడా బీహార్ గవర్నర్ తమ ప్రసంగంలో వివరించారు.

NSD

MODEL YOUTH GRAM SABHA

ప్రజాస్వామ్యం ఆత్మ గ్రామసభలో ఉందని గ్రామపంచాయతీ ప్రభుత్వానికి మొట్టమొదటి కేంద్రమని గిరిజన వ్యవహారాల సహాయ మంత్రి దుర్గాదాస్ యూకే అన్నారు. గ్రామ సభ సహకారానికి, పారదర్శకతకు సంఘటిత నిర్ణయాలు తీసుకోవడానికి వేదిక అని అన్నారు. కొత్త ఢిల్లీలో మోడల్ యూత్ గ్రామ సభను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ గ్రామ సభ ప్రజాస్వామ్య పునాదులు ఏర్పరుస్తుందని, యువతలో పరిపాలన దృష్టిని కలిగిస్తుందని తెలిపారు.

NSD

TELANGANA-MONTHA-RAINS

తెలంగాణను ముంచెత్తిన మొంథా తీవ్ర తుఫాన్ వల్ల రాష్ట్రంలోని దాదాపు సగం జిల్లాల్లో భారీ నష్టాలను విధించింది. ముఖ్యంగా కోతకు సిద్ధమైన వరి, పత్తి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. నల్గొండ నుంచి మొదలుకొని కరీంనగర్ వరకు 10 సెంటీమీటర్ల నుంచి అత్యధికంగా 40 సెంటీమీటర్ల వర్షం వల్ల వేలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. వరంగల్, ఖమ్మం జిల్లాల్లో నష్టం తీవ్రంగా ఉంది. విక్రయించడానికి రైతులు మార్కెట్ యార్డుల్లో భద్రపరుచుకున్న ధాన్యం నీట మునగడంతో.. నాణ్యత దెబ్బతింది. మిరప పంటతో పాటు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న పంటలు కూడా మునిగిపోయాయి. తుఫాన్ వల్ల జరిగిన నష్టం అంచనా వేసే ప్రక్రియ కొనసాగుతోంది.

MSL

ఉమెన్స్ క్రికెట్:

ICC ఉమెన్స్ ODI ప్రపంచ కప్‌లో భాగంగా నవీ ముంబైలోని డాక్టర్ DY పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో భారత్ తో జరుగుతున్న రెండవ సెమీఫైనల్లో ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసి ఆలౌటైంది

NSD